భక్తులతో ఆలయాలు కిటకిట

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం
- ప్రత్యేక పూజల నిర్వహణ



దేవునిపల్లి సత్యనారాయణస్వామి ఆలయంలో..



గోపాల్‌పేటలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో పల్లకీసేవ చేస్తున్న మహిళలు

సాక్షి, నెట్‌వర్క్‌: వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. కామారెడ్డి రూరల్‌: మండలంలోని దేవునిపల్లి శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, గోపాలకృష్ణ స్వామి, లింగాపూర్‌ శ్రీ వెంకటేశ్వరస్వామి, కామారెడ్డి పట్టణ శివారులోని శ్రీ సరస్వతి మాత, ఉగ్రవాయి శ్రీ షిర్డీ సాయి ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. అదేవిధంగా దోమకొండలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయం, సంఘమేశ్వర్‌ గ్రామంలోని వెంకటేశ్వర ఆలయం, పిట్లంలోని వేంకటేశ్వరాలయంలో స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. భిక్కనూరు శ్రీ వెంకటేశ్వరాలయం, నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేటలోని శ్రీ వేణుగోపాల స్వామి, అక్కంపల్లి శ్రీ వెంకటేశ్వరాలయం, తాడ్వాయి వెంకటేశ్వరాలయం, సదాశివనగర్‌లోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, బాన్సువాడ రూరల్‌ మండలం బోర్లం గ్రామంలోని శ్రీఆది బసవేశ్వర ఆలయం, ఎల్లారెడ్డి పట్టణంలోని గోపాల స్వామి, బీర్కూర్‌ తిరుమల తిరుమతి దేవస్థానం, బాన్సువాడ కోట గల్లీ వెంకటేశ్వర ఆలయం, మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్‌ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలతో పాటు బిచ్కుంద మండలంలోని పలు ఆలయాలకు భక్తులు పోటెత్తారు.



భిక్కనూరు ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చుక్కాపూర్‌ ఆలయంలో పారాయణ చేస్తూ..



తాడ్వాయి వేంకటేశ్వరాలయంలో..



బాన్సువాడ మండలం బోర్లంలో..



దోమకొండలో..

క్లుప్తంగా

మద్యం ప్రియులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల



కామారెడ్డి టౌన్‌: పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొందరు గుమికూడి మద్యం సేవిస్తున్నారు. సెలవు రోజుల్లో పాఠశాల గదుల్లో మద్యం ప్రియులు హంగామా సృష్టిస్తున్నారు. మద్యం సేవించిన అనంతరం ఖాళీ బాటిళ్లు, గ్లాసులు, సిగరెట్‌ ముక్కలు పాఠశాల గదుల్లోనే వదిలేసి వెళ్తున్నారు.

ఫ్యాన్లు పంపిణీ



రాజంపేట: మండలంలోని కొండాపూర్‌ గ్రామంలో సోమవారం గ్రామ మహిళ సంఘ భవనంలో అర్హులైన లబ్ధిదారులకు బీఎల్‌డీసీ ఫ్యాన్లను పంపిణీ చేసినట్లు ఐకేపీ ఏపీఎం సాయిలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల స్వరూప, జెడ్పీటీసీ కొండహన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆర్థిక సహాయం



తాడ్వాయి: జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన క్రీడాకారులకు రవాణా తదితర ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేసిన సిద్ధిరాములును సోమవారం తాడ్వాయిలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా వైస్‌ ఎంపీపీ నర్సిములు మాట్లాడుతూ క్రీడల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ సంజీవులు, వీడీసీ చైర్మన్‌ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంపీవోలు



కామారెడ్డి క్రైం: జిల్లా కలెక్టర్‌ జితేష్‌ వి పాటిల్‌ను మండల పంచాయతీ అధికారుల (ఎంపీవో) సంఘం నాయకులు సోమవారం డీపీవో శ్రీనివాస్‌తో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీవోల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌, ప్రవీణ్‌ తదితరులు కలిశారు.

రోడ్డును బాగు చేయించాలి



తాడ్వాయి: మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అధ్వానంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డి వెళ్లే రహదారి గుంతలమయంగా తయారైంది. రోడ్డుపై ఏర్పడ్డ గుంతల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

కస్తూర్బాలో మురుగునీటి తిప్పలు



నిజాంసాగర్‌(జుక్కల్‌): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం పరిసరాలు మురుగు నీటి కేంద్రాలుగా మారాయి. దుర్వాసనకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా ప్రహరీగోడ లేకపోవడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. మురుగునీరు నిల్వ లేకుండా చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

పేద విద్యార్థుల కోసం నోటుపుస్తకాలు



కలెక్టర్‌ జితేష్‌ వి పాటిల్‌ను కలిసిన ట్రాన్స్‌కో ఎస్‌ఈ రమేష్‌బాబు, సిబ్బంది

కామారెడ్డి అర్బన్‌: విద్యుత్‌ శాఖ సిబ్బంది కొనుగోలు చేసిన నోటు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయాలని ట్రాన్స్‌కో ఎస్‌ఈ రమేష్‌ బాబు వాటిని జిల్లా కలెక్టర్‌ జితేష్‌ వి పాటిల్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బాన్సువాడ డీఈ రామేశ్వరరావు, ఏడీఈ మల్లేష్‌ తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం



ఎస్సై రంజిత్‌ను సన్మానిస్తున్న నాయకులు

పిట్లం: రెండేళ్లుగా స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్తున్న ఎస్సై రంజిత్‌ను బీసీ, లారీ ఓనర్లు, ఆటో, మైనార్టీ సంఘం నేతలు సోమవారం సన్మానించారు. రెండేళ్లుగా ఆయన చేసిన సేవలు అభినందనీయం అని పేర్కొన్నారు.

క్రీడా ప్రాంగణాలను ఎంపిక చేయాలి

నాగిరెడ్డిపేట: మండలంలోని అన్ని గ్రామాలలో నాలుగు రోజుల్లోగా క్రీడాప్రాంగణాల ఏర్పాటు పూర్తి చేయాలని ఎంపీడీవో రఘు సూచించారు. మండల పరిషత్‌ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన వైకుంఠధామంకు విద్యుత్‌, నీటి వసతి కల్పించాలన్నారు. వందశాతం పన్ను వసూలు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీవో శ్రీనివాస్‌, ఈసీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

4న టీచర్‌ లర్నింగ్‌ మేళా

బిచ్కుంద: మండల కేంద్రంలో 4న టీచర్స్‌ లర్నింగ్‌ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రాములు నాయక్‌ పేర్కొన్నారు. సోమవారం బిచ్కుందలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు టీఎల్‌ఎం మేళాలో తప్పక పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధన ఉపకరణాలు తయారు చేసి మేళాలో ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్‌ అధికారి కిషోర్‌, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న సర్పంచ్‌

మద్నూర్‌: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం గర్భిణులు, బాలింతలకు సర్పంచ్‌ సూర్యకాంత్‌ పౌష్టికాహారాన్ని అందజేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ విఠల్‌ తదితరులు ఉన్నారు.

బాలామృతం..

ఎల్లారెడ్డి: మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో గల అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు సర్పంచ్‌ అబ్దుల్‌ అలీ మహ్మద్‌ సోమవారం బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు బాలామృతంతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నదని సర్పంచ్‌ అన్నారు. చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాలకు పంపాలని తల్లితండ్రులకు సూచించారు.

శివాలయంలో పూజలు

పెద్దకొడప్‌గల్‌: మండల కేంద్రంలోని పాప హరేశ్వర ఆలయంలో సోమవారం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా పురోహితులు శ్రీపతిరావ్‌ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం తదితర పూజలు చేశారు.



సంక్షిప్తం

నోటీసులు జారీ



నోటీసులు ఇస్తున్న మండల పరిషత్‌ అధికారి

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామంలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న శ్రీనివాస రైస్‌మిల్‌ ప్రహరీ నిర్మాణంపై మండల పరిషత్‌ అధికారి ప్రవీణ్‌కుమార్‌ సోమవారం నోటీసులు జారీచేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నేడు మండల స్థాయి తొలి మెట్టు మేళా

నస్రుల్లాబాద్‌(బీర్కూర్‌): మండల కేంద్రంలో మంగళవారం మండల స్థాయి తొలి మెట్టు మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఈవో నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి బీర్కూర్‌ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు.

జాబ్‌ కార్డుకు ఆధార్‌ అనుసంధానం చేయాలి

రాజంపేట: ఉపాధి కూలీలు తమ జాబ్‌కార్డుకు ఆధార్‌ అనుసంధానం చేసుకోవాలని ఏపీవో తిరుపతి ఓ ప్రకటనలో తెలిపారు. ఆధార్‌ అనుసంధానం చేసుకోకపోతే డబ్బు చెల్లింపుల్లో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు.

ముదిరాజ్‌ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక



ముదిరాజ్‌ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు

దోమకొండ: ముదిరాజ్‌ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా నాగారపు రాములు, ప్రధాన కార్యదర్శిగా అబ్రబోయిన సిద్ధరాములు, కోశాధికారిగా భూపాల్‌ నందు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బట్టు శ్రీనివాస్‌, ఉపకార్యదర్శిగా నీల నాగరాజు, సభ్యులుగా అబ్రబోయిన శంకర్‌, పులబోయిన శంకర్‌, నారాయణ, నాగారపు గంగాధర్‌, కామిండ్ల రాజు, అంజయ్య, ముత్యంపేట నారా యణ, బుట్ట రవితేజ, రాజీవ్‌, నర్సింలలను ఎన్నుకున్నారు.

అంబేడ్కర్‌ యువజన సంఘం..

లింగంపేట: మండలంలోని భవానిపేట గ్రామ అంబేడ్కర్‌ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మల్కపురం జీవన్‌, ఉపాధ్యక్షుడుగా నాగులూరి పెద్ద మరియవ్వ, ప్రధాన కార్యదర్శి పోతరాజు తరుణ్‌, కార్యదర్శి పోతరాజు హరీష్‌, సలహాదారులు లక్ష్మన్‌ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో ఎస్‌.రాజు

కామారెడ్డి టౌన్‌: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ (యూటీఎఫ్‌) క్యాలెండర్‌, డైరీలను డీఈవో ఎస్‌.రాజు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్‌ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంపరి ప్రవీన్‌కుమార్‌, పందిరి రా జేష్‌, గౌరవ అధ్యక్షుడు చింతల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

తపస్‌ క్యాలెండర్లు..

పిట్లం/బీర్కూర్‌: పిట్లం మండలంలోని రాంపూర్‌ జెడ్పీ ఉన్నత పాఠశాలలో తపస్‌ టీచర్స్‌ సంఘం జిల్లా కార్యదర్శి వేద్‌ ప్రకాష్‌, ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌, ఉపాధ్యాయులు కిష్టయ్య, విఠల్‌, సాయిబాబా, సాయిలు,రాజు, స్వరూప క్యాలెండర్లను ఆవిష్కరించారు. అదేవిధంగా తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్‌లో తపస్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీంద్రనాథ్‌, హెచ్‌ఎం.రాజ్యలక్ష్మి, శ్రీనివాస్‌, సంఘ అధ్యక్షుడు చంద్ర శేఖర్‌ తదితరులు క్యాలెండర్లను ఆవిష్కరించారు.



రాంపూర్‌లో తపస్‌ క్యాలెండర్ల ఆవిష్కరణ..

పీఆర్‌టీయూ క్యాలెండర్లు..

భిక్కనూరు/తాడ్వాయి: మండల కేంద్రంలో పీఆర్‌టీయూ క్యాలెండర్లు, డైరీలను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమణయ్య, పేష్కారి గిరిధర్‌, సాయిఉల మహేందర్‌, పుట్ట శ్రీనివాస్‌రెడ్డి, ఊర్మిళ పాల్గొన్నారు. తాడ్వాయి ఎంపీపీ కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలెండర్లను ఎంపీపీ కొడి రవి ఆవిష్కరించారు. వైఎస్‌ ఎంపీపీ నర్సిములు, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు జలందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు మదుసూధన్‌రెడ్డి, సంగాగౌడ్‌, విక్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూరులో పీఆర్‌టీయూ నాయకులు..

ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రాజంపేట: రుద్రూర్‌ వ్యవసాయ క్షేత్రంలో అసిస్టెంట్‌ గార్డెన్‌ , వర్మీ కంపోస్టు ఎరువుల తయారీపై ఐదు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఐకేపీ ఏపీఎం సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డిచ్‌పల్లిలో ఆర్‌ఎస్‌ఈటీఐలో మహిళలకు మగ్గం వర్క్‌పై శిక్షణ ఇస్తామన్నారు.

చుక్కాపూర్‌ ఎల్లమ్మ మారు పండుగ



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్‌లో సోమవారం రేణుకా ఎల్లమ్మ తల్లి మారు పండుగను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జోగెత్తడం, పుట్టకు పూజలు చేసి గంగ బోనంలో పాల్గొన్నారు.

నిధుల మళ్లింపుపై ప్రశ్నిస్తే అరెస్టులా?

- కాంగ్రెస్‌ ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మలు దహనం
- ధర్నాకు వెళ్లకుండా పలువురు నాయకుల అరెస్ట్‌



కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్‌: పంచాయతీలకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం దారి మళ్లించిందని కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో సోమవా రం హైదరాబాద్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆ పార్టీ నేతలు వెళ్లకుండా డీసీసీ అధ్యక్షుడు కైలాస్‌ శ్రీనివాస్‌రావుతో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌ స్టేషన్లకు తరలించారు. అదేవిధంగా నిరసన కార్యక్రమానికి వెళ్తున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పీసీసీ సమన్వయ కమిటి కన్వీనర్‌ మహమ్మద్‌ షబ్బీర్‌ అలీని హైదరాబాద్‌లో ఇంటి వద్దే అరెస్టు చేయడానికి నిరసిస్తూ జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టి సీఎం కేసీఆర్‌ దిష్టి బొమ్మలను దహనం చేశారు.



భిక్కనూరు స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్‌ నేతలు



దేవునిపల్లి స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్‌ నాయకులు



అరెస్టు చేసిన కాంగ్రెస్‌ నాయకులను దోమకొండ పోలీస్‌ స్టేషన్‌లో ఉంచిన పోలీసులు



రాజంపేట పోలీస్‌ స్టేషన్‌ లో కాంగ్రెస్‌ నాయకులు



బీబీపేట స్టేషన్‌లో కాంగ్రెస్‌ నాయకులు



మద్నూర్‌ పోలీస్‌ స్టేషన్‌లో..



పిట్లంలో పోలీస్‌ స్టేషన్‌లో..



బాన్సువాడ పోలీస్‌ స్టేషన్‌లో..



ఎల్లారెడ్డి పోలీస్‌ స్టేషన్‌లో..



ఎల్లారెడ్డిలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తూ..



నాగిరెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో..

ఎల్‌వోసీ అందజేత

ఎల్లారెడ్డి: మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డుకు చెందిన చింతకాయల లింగవ్వ చికిత్స నిమిత్తం కౌన్సిలర్‌ రాము సోమవారం ఎల్‌వోసీ అందజేశారు. సీఎంఆర్‌ఎఫ్‌ ద్వారా ముందస్తుగా రూ. 2 లక్షల విలువ చేసే ఎల్‌వోసీ ఇచ్చినట్లు కౌన్సిలర్‌ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు శ్రీను నాయక్‌, మనోజ్‌ తదితరులు ఉన్నారు.

